నవతెలంగాణ
నల్లగొండ
శనివారం జనవరి 13, 2024 www.navatelangana.com

తప్పులు లేకుండా త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-దేవరకొండ

ప్రజా పాలనలలో వచ్చిన దరఖాస్తులను తప్పులు లేకుండా ఆన్లైన్లో త్వరగా పూర్తి చేయాలని రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ సెంటర్ యంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మిక తనికీ చేశారు. దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి దరఖాస్తును అభయహస్తం కింద నమోదు చేయాలని మునిసిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య, మేనేజర్ ప్రశాంతి, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

మాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి వనస్థలిపురం హైదరాబాదు వారిచే స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు 2 గంటల వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సుమారు 20 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి రూపాయి ఖర్చు లేకుండా ఆసుపత్రి వాహనం లోనే హైదరాబాదుకు తీసుకువెళ్లి, తిరిగి ఇంటికి చేర్చే బాధ్యతలు కూడ వారే తీసుకొనున్నారు. వారికి టాప్రా జిల్లా శాఖ ఆస్పత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్,జిల్లా కోశాధికారి యండి. అబ్దుల్ ఖాదర్, నల్గొండ డివిజన్ గౌరవాధ్యక్షులు గుండాల బిక్షమయ్య, ఆసుపత్రి నేత్ర వైద్య సిబ్బంది రాజు, సంగీత,జ్యోతి పాల్గొన్నారు.

ఆర్టీసీకి సంక్రాంతి సందడి

పండుగకు 406 ప్రత్యేక బస్సులు
సొంతూళ్లకు పయనమవుతున్న ప్రజలు
కిక్కిరిసిన నల్లగొండ బస్‌స్టేషన్



నవతెలంగాణ-నల్గొండటౌన్

ఆర్టీసీకి సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. బస్సుల రాకపోకలు, ప్రయాణికులతో నల్లగొండ బస్‌స్టేషన్ హడావుడిగా కనిపించింది. సూర్యాపేట, మిర్యాలగూడ, దేవరకొండ, హైదరాబాద్, భువనగిరి, నాగార్జునసాగర్, హుజూర్నగర్, కోదాడ హైదరాబాద్, రూట్లలో రద్దీ ఎక్కువగా ఉన్నందున ఆయా రూట్లలో బస్సుల సంఖ్య పెంచారు. దేవరకొండ 52 మిర్యాలగూడ 71, నల్లగొండ 76, నార్కట్పల్లి 12, కోదాడ 40, సూర్యాపేట90 యాదగిరిగుట్ట65 డిపోల వారీగా బస్సులను నడిపిస్తున్నారు. ఈ నెల 12 నుంచి సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు లగేజీలతో బస్‌స్టేషన్ల బాట బట్టారు. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ నల్లగొండ రీజియన్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్టు తెలిపారు. సుమారు 406 వరకు అదనంగా బస్సులను తిప్పుతున్నారు.

పంతంగి టోల్ ప్లాజా వద్ద నిలిచిన వాహనాలు..

సంక్రాంతి పండుగకు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి వాహనాల రద్దీతో కిక్కిరిసిపోనుంది. రాజధాని నుంచి ప్రజలు స్వస్థలాలకు కార్లు, ఇతర వాహనాల్లో భారీ సంఖ్యలో తరలి వెళ్తుంటారు. తెలంగాణలోని పంతంగి, కొర్లపహాడ్, టోల్ ప్లాజాల వద్ద తీవ్ర రద్దీ నెలకొని వాహనదారులు గంటలకొద్ది వేచి చూడాల్సి వస్తోంది. టోల్ వసూలులో ఫాస్టాగ్ విధానం అమలులోకి రాక ముందు కొన్ని గంటల పాటు వేచి చూసే వారు. ప్రస్తుత విధానంతో వాహనదారులకు కొంత ఉపశమనం లభించినట్లే. శుక్రవారం నుంచి విద్యాసంస్థలకు సెలవులు రావడంతో రద్దీ మొదలుకానుండగా.. శనివారం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ సంక్రాంతికైనా వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చకా..చకా ముందుకు సాగేనా అని ప్రయాణికులు చూస్తున్నారు.

అదనపు సర్వీసులు నడిపిస్తున్నాం: ఎస్ శ్రీదేవి (రీజనల్ మేనేజర్ నల్గొండ)



సంక్రాంతి పండుగ సందర్భంగా నల్లగొండ రీజియన్ పరిధిలో 406 అదనపు బస్సు సర్వీసులను నడిపిస్తున్నాం. ప్రతి రోజూ ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అదనపు ట్రి ప్పులు తిప్పిస్తున్నాం. హైదరాబాద్, దేవరకొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, రూట్ లో రద్దీ ఎక్కువగా ఉండడంతో ప్రతి రోజూ 203 అదనపు ట్రిప్పులు తిరుగుతున్నాయి.



మంత్రులను కలిసిన పీఏసీఎస్ చైర్మన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లమాద ఉత్తమ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలను నూతనంగా ఎన్నికైన చిట్యాల మండలం వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం వెలిమినేడు సర్పంచ్ దేశ బోయిన మల్లమ్మ పాపయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల అంజిరెడ్డి, కొంపెల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం, డైరెక్టర్లు పిషాటి భీష్మారెడ్డి, గంగాపురం భాస్కర్, గడ్డం సత్తిరెడ్డి, బోయపల్లి స్వామి, ఎద్దుల అజిత్ రెడ్డి, మురాల గోపయ్య, మేడి స్వామి, ఏనుగు పద్మా రెడ్డి, సత్తయ్య, లింగస్వామి పాల్గొన్నారు.



వాస్తవాలను నిర్భయంగా రాసేది నవతెలంగాణ: ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపలి

సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన నిర్భయంగా వాస్తవాలు రాసే పత్రిక నవ తెలంగాణ దిన పత్రిక అని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం వారి కార్యాలయం నందు నవ తెలంగాణ దినపత్రిక నూతన క్యాలెండర్ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ తెలంగాణ పత్రిక ప్రజా సమస్యలను గుర్తించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందని వాస్తవాలను ఉన్నది ఉన్నట్టు నిర్భయంగా రాసే పత్రిక నవ తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వి. వేమన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఆర్ జగన్ నాయక్, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మంగ్య నాయక్, ఏ కుల సురేష్ , లాలూ నాయక్, ఖదీర్, సేవ నాయక్, మహేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్‌కు సన్మానం



నవతెలంగాణ-చింతపల్లి

శుక్రవారం చింతపల్లి మండలంలోని మాల్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజరు కట్ట ఆంజనేయులు గత 3 సంవత్సరాల నుండి బ్యాంకులో ఉత్తమ సేవలు అందించారని, పలువురు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వినియోగదారులు, బ్యాంకు మేనేజర్ సేవలను కొనియాడి సన్మానం చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మాల్ గోడుకొండ్ల, పాలెం తండా, మదనాపురం, తక్కలపల్లి చాకలిసేరిపల్లి ఉమ్మాపురం, తిరుగండ్లపల్లి, తమలోని గూడెం తదితర గ్రామాల్లోని ప్రజలకు ఖాతాదారులకు మహిళా సంఘాలకు, బ్యాంకు లోన్ల విషయంలో వారిని చైతన్యపరిచి సరైన టైంలో లోను తీసుకుని సరైన టైంలో లోన్లు చెల్లించాలని తెలియజేసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలను చైతన్య పరచాలని పలువురు కొనియాడారు.



ఉద్యోగరీత్యా బదిలీలు ప్రమోషన్లు తప్పవని బ్యాంకు మేనేజర్ కట్ట ఆంజనేయులు అన్నారు. గ్రామాల్లోని వినియోగదారులు ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు బ్యాంకు వచ్చి తమకు సహకరించినటువంటి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పలువురు సర్పంచులు, ఖాతాదారులు ప్రజాప్రతినిధులు, బ్యాంకు మేనేజర్ ని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు ఈ కార్యక్రమంలో సాయి రెడ్డిగూడెం సర్పంచ్ కేశగొని రవీందర్ గౌడ్, తక్కలపల్లి ముద్దం రవీందర్ గౌడ్, తక్కల్లపల్లి ఎంపీటీసీ శ్రీశైలం రామస్వామి, పడకంటి మదారు, రూప్ సింగ్, శ్రీనివాస చారి, మాల్ వార్డు సభ్యులు ఎండి ఖలీల్ బేగ్, ఖలీల్ , బ్యాంక్ సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, భాను శ్రీ, గుణశేఖర్, అనిల్ కుమార్, రోహిత్ తదితరులు బ్యాంకు మేనేజర్ ని శాల్వాలతో పూలమాలతో సత్కరించారు.

నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ వడిత్య పాండు నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు దెపావత్ శివాజీ నాయక్ మాట్లాడారు. యువత ఈ పోటీలను సద్వినియోగం చేసుకోలన్నారు. ప్రథమ బహుమతి 15,016/- ద్వితీయ బహుమతి 10,016/- తృతీయ బహుమతి 5,016/ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జరుపుల శౌరి నాయక్, మాజీ సర్పంచ్ జటావత్ లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, నెక్స్ ప్లాన్ కన్సల్టెన్సీ చైర్మన్ మునినాయక్,మూడవత్ రామారావు, ఆర్గనైజర్ జరుపుల నాగేందర్,తులసీరాం జాదవ్, మేరావత్ బిచ్యాలు, రాజు సూరి, తారాసింగ్, సీతా, దినేష్ పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల నిర్వహణ

నవతెలంగాణ-చండూరు

నేడు గట్టుప్పల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణములో స్వామి వివేకానంద జయంతి సందర్భం శనివారం లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ గట్టుప్పల్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ క్రీడల నిర్వహణ జరుగునట్లు కమిటీ నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రానున్నట్లు, వీరితోపాటు ప్రజాప్రతినిధులు హాజరుకాన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటం

- డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్



నవతెలంగాణ-నల్గొండటౌన్

గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం మాడి అనేకమంది నిరుద్యోగులు చనిపోవడానికి కారణమయ్యిందని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పేర్కొన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్లో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గద్దపాటి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో ఉద్యోగ నోటిఫికేషన్లు వెయ్యక కాలయాపనచేసి టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ జరిగిన స్పందించి నిరుద్యోగులకు న్యాయం చేయకపోవడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం చెందిందని విమర్శించారు. ఈ నూతన సంవత్సరంలో కొత్త ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ కల్పన సంవత్సరంగా చేయాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని యువతను మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో బి ఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి పడుతుందన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి అక్రమ్, పాలాధి, కార్తీక్, కర్లపూడి రాము, అవిశెట్టి కిరణ్, గుండాల నరేష్, నాగయ్య శివ, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన కుంభం కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రానికి చెందిన వెంకటాపురం మధు అనే యువకుడు, నాంపల్లి వెంకటయ్య అనే వ్యక్తి ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందారు. శుక్రవారం నాంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ కుంభం కృష్ణారెడ్డి ఇరువురు మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రజలు ఐకమత్యంతోనే సమాజ అభివృద్ధి

ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్గొండటౌన్

సమాజంలో ప్రజలు ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. శుక్రవారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో కనగల్లు మండల కేంద్రంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ సమాజంలో తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోవాలి అని అంటే రంగురంగుల ముగ్గులతో వేసిన అందమైన ముగ్గులాగా ప్రజలు కలిసి మెలిసి జీవనం గడపాలని అన్నారు. నేడు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఐద్వా పోరాడుతుందని పోరాటాల ఫలితంగానే మహిళల హక్కులు కాపాడబడుతున్నాయని అన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని రేపటినుండి సంక్రాంతి ముగ్గుల పోటీలు గ్రామ పట్టణ కేంద్రాలలో విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క మహిళా ముగ్గుల పోటీలలో పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటాలని అన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు ఏతల్లి కృష్ణయ్య జగిని వెంకన్న బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కనగల్లు మండల కార్యదర్శి ఎండి సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



డాన్‌బోస్కో కళాశాలలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-చండూరు

స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాల లో సంక్రాతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థినులకు రంగవల్లి పోటీలను నిర్వహించి విద్యార్థుల రంగవల్లి కార్యక్రమంలో పాల్గొని ముగ్గులను రంగులతో అలంకరణచేసి ప్రదర్శించారు. కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్, ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరిరెడ్డి విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఈ పండుగ తెలుగు ప్రజల లోగిళ్లలో ఆనందాన్ని ఆరోగ్యాన్ని పంచాలని దేవుని ఆశీస్సులు పొందాలని కోరారు.



ఐద్వా, రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నకిరేకల్

ఐద్వా, రైతుసంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని పన్నాల గూడెం, మూసిరోడ్డు ప్రాంతాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల మాట్లాడుతూ ఈపోటీల వల్ల మహిళల్లో దాగిన అంతర్గత ప్రతిభ వెలికి తీయబడుతుందన్నారు. ముగ్గులు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలన్నారు. మహిళలు విద్య, వైద్య, వైజ్ఞానిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో రాణించినప్పుడే సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి చెన్నబోయిన నాగమణి, మండల కార్యదర్శి బహురోజు ఇందిరా, మాజీ ఎంపీపీ సుంకి మణెమ్మ పట్టణ అధ్యక్షురాలు పన్నాల శశికళ, రైతు సంఘం ప్రతినిధులు గింజల లక్ష్మీ, గురుజ స్వరూప, సొప్పరి మంగమ్మ, వీరమ్మ, గునుగుంట్ల అనిత, రేణుక, మంజుల పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

- కౌంటింగ్ రూమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు సూచన

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్గొండ పట్టణంలో అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పరిశీలించారు. శుక్రవారం నల్గొండ పట్టణంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పట్టణంలో ఏర్పాటు చేసిన జంక్షన్‌లు, ప్రతిపాదిత ఫుడ్ బజార్, సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను సందర్శించి కూరగాయల రైతులతో కలెక్టర్ మాట్లాడారు. మేకల అభినవ్ ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం ను సందర్శించారు. ఇండోర్ స్టేడియం లో స్విమ్మింగ్ పూల్ లో చిన్న చిన్న రిపేర్ లు పూర్తి చేయాలని ఆదేశించారు. వివేకానంద జయంతి సందర్భంగా ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి తైక్వాండో, బ్యాడ్మింటన్, అవుట్ డోర్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

కౌంటింగ్ సెంటర్ పరిశీలన..

అనంతరం తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థలో రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా



ప్రతిపాదిత కౌంటింగ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు, సూర్యాపేట జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజక వర్గాలు నల్గొండ పార్లమెంట్ పరిధిలోని రానున్నట్లు అందుకు అనుగుణంగా స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ రూంలు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ కందు కూరి వెంకటేశ్వర్లు,అర్డిఓ రవి,పంచాయతీ రాజ్ ఎస్ఈ.తిరుపతయ్య, ఈఈ భూమన్న, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్య నారాయణ, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ డిఈలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే రైతులకు పెట్టుబడి సహాయంగా ఎకరానికి 15 వేలు ఇస్తానని చెప్పి ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు గడుస్తున్నా.. ఎకరంలోపు రైతులకు మాత్రమే రైతు బంధు పథకం డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే పూర్తిస్థాయిలో రైతు ఖాతాలోకి రైతుబంధు డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని



ప్రభుత్వానికి సూచించారు. రైతు భరోసా పథకం ద్వారా కౌలు రైతులకు ఎకరానికి 15 వేలను ఇస్తామని ప్రకటించిన హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలతో మమేకమై తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు యాట యాదయ్య , యాసరాని శ్రీను, వేముల లింగస్వామి , వడ్లమూడి హనుమయ్య మేడి రాములు, కొంక రాజయ్య , పగడాల కాంతయ్య ఉన్నారు.

తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలి

- అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ ఎస్ఈ, ఈఈ, డీఈ, ఏఈలతో పాటుగా మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ ఇంజనీర్, ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలతో చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. వివిధ గ్రామాలతో పాటుగా మున్సిపాలిటీలో కూడా సమస్య తీవ్రంగా ఉందని తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గంలో ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వర్షాలు లేని కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయని భవిష్యత్తులో ఎండాకాలంలో తాగునీటి సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని ఇప్పటినుండి తాగునీటి సమస్య రాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త తీసుకొని చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ సిఈ మధుబాబు మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మిషన్ భగీరథ ఎస్‌సీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఎంఈ సాయి లక్ష్మీ, అధికారులు, దామరచర్ల సర్పంచ్ కిరణ్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాంప్ గ్రౌండ్ అభివృద్ధికి కృషి..

మిర్యాలగూడ పట్టణ నడిబొడ్డున ఉన్న ఎన్నెస్పీ క్యాంప్ గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. శుక్రవారం క్యాంప్ రిజిష్టర్ అభివృద్ధి కమిటి అధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి నోట్ పుస్తకాలు అందజేసి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రత్యక్ష్యంగా క్యాంప్ గ్రౌండ్‌ను పరిశీలిస్తానని కమిటిసభ్యుల సూచనల మేరకు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రౌండ్ లో మంచినీటి వసతి, మరుగుదొడ్లు, పాదచారులకు ఇబ్బందులు లేకుండా ట్రాక్ ఏర్పాటు చేయాల్సివుందని పేర్కొన్నారు. ముఖ్యంగా క్రికెట్ క్రీడాకారులకు ఆటల పోటీల సందర్భంలో ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గ్రౌండ్ అభివృద్ధి కమిటి అధ్యక్ష, కార్యదర్శులు అతీఫ్,మోసీన్ ఆలీ, గౌరవ సలహాదారులు, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్, కౌన్సిలర్ జాని, శ్రీనివాస్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలతో ఎమ్మెల్యేకు తులాభారం

మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనికి చెందిన పులిమేడు ఆశ్రమం ప్రధాన గురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డిలి ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప దేవాలయంలో అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సన్మానం కాకుండా నోటు పుస్తకాలు అడగడంతో అయనను తరాజులో కుర్చోపెట్టి తులాభారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దాదాపుగా పది సంవత్సరముల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. విద్యార్థులకు పరీక్షా సమయంలో వారు మానసిక ఒత్తిడికి లోను కాకుండా వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రతిరోజు పల్లిపట్టి వంటి పోషకాలు కలిగినటువంటి చిరుతిండ్లను అందించినట్లు చెప్పారు. దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి నేనున్నాను అనే ధైర్యాన్నిస్తున్న బిఎల్ఆర్ స్ఫూర్తితో మా పులిమేడు ఆశ్రమ స్వాములు అనేక సేవా కార్యక్రమలలో పాల్గొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలలో ఘనంగా కుడారై ఉత్సవం

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మిర్యాల గ్రామంలో శ్రీశ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సర్పంచ్ కనకటి సునీత వెంకన్న,ఆలయ కమిటీ చైర్మెన్ కనకటి పల్ల వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం కుడారై ఉత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆండాలమ్మవారికి,శ్రీకృష్ణ పరమాత్మునికి 108 గంగాల పాత్రలలో పాయసాన్ని నివేదించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ జక్కి పరమేష్, ఉప సర్పంచ్ మన్యం రమేష్,బీఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దింటి మధు, నాయకులు మన్యం శంకర్, జగిని సోమన్న, శ్రీకాంత్, శ్రావణ్, నగేష్,నరేష్, సైదులు, రమేష్,పురోహితులు హైగ్రీవా చార్యులు తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబసభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండలకేంద్రానికి చెందిన నాగార్జున హైస్కూల్ కరస్పాండెంట్ ఈనాడు రిపోర్టర్ మారగాని వెంకన్నగౌడ్ మాతృమూర్తి మారగాని జయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.శుక్రవారం గౌడజనహక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు బిక్కి బుచ్చయ్యగౌడ్, చిత్తలూరి నారాయణగౌడ్ మృతురాలి చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఆ సంఘంమండల అధ్యక్షులు మారగాని మారయ్య, నాయకులు కనకటి మహేష్‌గౌడ్,జి.శ్రీనాథ్, టి.వెంకన్న, తొట్ల ఉపేందర్ ఉన్నారు.



బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలి

- ఆరుగ్యారెంటీ స్కీమ్‌లను అమలు చేయాలి
- అభయహస్తం డబ్బులు విడుదల చేయాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రవ్యాప్తంగా విచ్చలవిడిగా నడుస్తున్న బెల్టుషాపులను వెంటనే రద్దు చేయాలని, ఆ దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక మల్లు వెంకట నర్సింహారెడ్డిభవన్‌లో నిర్వహించిన ఐద్వా జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ఆమె హాజరై ప్రసంగించారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములను అమలు చేయాలని కోరారు. అభయస్తం పథకానికి సంబంధించిన డబ్బులు రూ.600 కోట్లు ఎల్ఐసీ సంస్థలో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేసి సమ భావన సంఘాలలో ఉన్న సభ్యులకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అభయహస్తం లబ్దిదారుల బ్యాంకు వివరాలు తీసుకొని డబ్బులు వారి అకౌంట్లలో వేస్తామని చెప్పిందని కానీ డబ్బులు వేయలేదన్నారు.నూతన ప్రభుత్వం వెంటనే లబ్దిదారుల ఖాతాలో నగదు జమ చేయాలని కోరారు.9 ఏండ్ల నుండి అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లను గత ప్రభుత్వం ఇవ్వలేదని ,నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేరళలో తరహాలో ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యావసర వస్తువులను పేదలందరికీ పంపిణి చేయాలని కోరారు.దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై హత్యలు, అత్యాచారాలు,లైంగికదాడులు నిత్యకృత్యమయాయని ఆవేదన వ్యక్తం చేశారు.2024 సంవత్సరంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు.ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మీ, మొగిలిచర్లరుద్రమ్మ, కుంకుఆదిలక్ష్మీ, అండం నారాయణమ్మ, బచ్చలకూరిమంగమ్మ, పిండిగనాగమణి, షేక్ ఖాజాబీ, దాసరి మంజుల, రమా,ఎలుగూరి లక్ష్మి, మమత, భాగ్యమ్మ, కొప్పుల రజిత తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడ్డ తనకు నల్లగొండ ఎంపీ టికెట్ కేటాయించాలి

నవతెలంగాణ-చివ్వెంల



పార్టీలు మారే వారికీ కాకుండా పార్టీ కోసం కష్టపడ్డ తనకు బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ యువజన నాయకుడు హెచ్‌ఆర్‌నాయక్ బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్‌కు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.పార్టీ పదవులను అనుభవించి పార్టీ ఓటమికి కారకులైన కొంతమంది కోవర్టులకు కాకుండా పార్టీ కోసం పనిచేసే పార్టీ గెలుపులో పాత్ర పోషించిన యువకులకు అవకాశం కల్పించి చట్టసభల్లో యువకుల గళం వినిపించే విధంగా పార్టీ అధినాయకత్వం అవకాశం కల్పించాలని పార్టీకి విజ్ఞప్తి చేశారు.పదవులు అనుభవించిన వారికే మళ్లీ పదవులిస్తే పార్టీకి నష్టం వాటిల్లు తుంద న్నారు.కొత్తవారికి అవకాశమిస్తే రానున్న పార్లమెంట్‌ఎలక్షన్‌లో బీఆర్ఎస్ ఎక్కువ స్థానాలు గెలిచే అవకాశం ఉంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు.

19న దొడ్డ నర్సయ్య వర్ధంతిని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

ఈనెల 19న దొడ్డ నర్సయ్య 25వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈనెల 19న 25వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవాలని, వర్ధంతికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేనిసాంబశివరావు, కోదాడ,హుజూర్‌నగర్ ఎమ్మెల్యేలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉత్తమ్‌పద్మావతి హాజరవుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌కె.సహాయబలి, కస్తూరి సత్యం, చేపూరి కొండలు, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆడిషినల్ కలెక్టర్

నవతెలంగాణ సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా ఆడిషినల్ కలెక్టర్ ప్రియాంక (సీపీఎస్ ఎంప్లాయ్) చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తెలుగు రాష్ట్రాల సీపీఎస్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్, జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ యూసుఫ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గుణగంటి నరసింహ రావు, జిల్లా కార్యదర్శి నారాయణ సతీష్ కుమార్, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు నేతికండ్ల విజయ్, ధర్మరాజు, ప్రసాద్, మోహన్‌రెడ్డి, సైదులు, వంపు రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ ఆధ్వర్యంలో ఆలిండియా కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదినోత్సవ వేడుకలు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి సమక్షంలో పట్టణంలో ఆయన నివాసంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురు నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



'క్రీడలతో మానసికోల్లాసం'

నవతెలంగాణ-తుంగతుర్తి

క్రీడలు శరీరదృఢత్వం,మానసిక ఉల్లాసం, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్‌రావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంకినేని కమలమ్మ రామారావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి క్రికెట్‌పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. తమ తల్లి తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి కింద రూ.25116, ద్వితీయ బహుమతి రూ.18,116, తృతీయ బహుమతి కింద రూ.10116 నగదు బహుమతులతో పాటు మెమెంటోలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, కత్తుల నరేష్, ప్రశాంత్, లక్ష్మణ్, నాగరాజు, సాయికృష్ణ,రవి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



బహుజన రాజ్యాధికారం కోసం ఎదురు చూస్తున్న దేశం

నవతెలంగాణ-సూర్యాపేట

దేశం మొత్తం బహుజన రాజ్యాధికారం కోసం ఎదురు చూస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టె జానయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం స్థానిక వజ్ర రైస్ ఇండస్ట్రీలో యాదవ రాజ్యాధికార సాధనాసమితి 2024 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జాతిబిడ్డలను బహు జన రాజ్యాధికారంలో ముందువరుసలో ఉంచాలనే ఉద్దేశంతో బడుగుల నాగార్జున యాదవ్ యాదవ రాజ్యాధికార సాధన సమితి స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జునయాదవ్, గౌరవ సలహాదారులు కుంభం వెంకన్నయాదవ్, జిల్లా అధ్యక్షులు ఉప్పల నాగమల్లుయాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నెబోయిన మహేష్‌యాదవ్, మందలింగరాజుయాదవ్,సర్వారంఎంపీటీసీ మేకలశ్రీనివాస్,ఉపేందర్‌యాదవ్,రేపూరుమాజీ సర్పంచ్ సాదంగంగయ్య యాదవ్,పిల్లలమర్రి దేవాలయ మాజీ చైర్మెన్ వల్లాల సైదులుయాదవ్,జూనబోయిన గురువయ్య యాదవ్,రాయినిగూడెం యాదవ సంఘం అధ్యక్షులు ఎడ్ల వెంకన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి చొరవతో జాన్‌పహాడ్ దర్గాలో మంచినీటి బోర్లు

నవతెలంగాణ-పాలకవీడు

జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మంత్రి ఉత్తమ్ చొరవతో దర్గా పరిసర ప్రాంతాలలో పలుచోట్ల మంచినీటి బోర్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ మాలోత్ బుజ్జి మోతిలాల్‌నాయక్ తెలిపారు. శుక్రవారం జాన్‌పహాడ్ దర్గా సమీపంలో మంచినీటి బోరు పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఏడాది ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగిపోతుండడంతో అందుకు తగినట్లుగా మంచినీటి సౌకర్యం కొరకు మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకు వెళ్లగా తక్షణమే డీఎంఎఫ్‌టీ నిధుల నుండి రూ 13 లక్షలు మంజూరు చేయించారని తెలిపారు.మంత్రి కల్మెటతండాకు మంజూరు చేసిన రూ 4 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను కూడా నేడు ప్రారంభించినట్టు వివరించారు. పాలకవీడు మండల అభివృద్ధికి ఎప్పుడు కోరినా వెంటనే నిధులు మంజూరు చేస్తున్న అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఆయా కార్యక్రమాలలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సుబ్బారావు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింహారావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మాలోతు మోతిలాల్‌నాయక్, జాన్‌పహాడ్ దర్గా గ్రామ పంచాయతీ సర్పంచ్ గోరి, ఎంపీటీసీ విజయవెంకటి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శోభన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నిధులను పారదర్శకంగా వినియోగించాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిరణ్‌కుమార్

నవతెలంగాణ-అర్వపల్లి

ఉపాధిహామీ పనుల్లో నిధులను పారదర్శంగా వినియోగించడంతో పాటు కూలీలకు పనులను సక్రమంగా కల్పించాలని జిల్లా గ్రామ అభివృద్ధి అధికారి కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని 17 గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందం రికార్డులను పరిశీలించారు . అనంతరం మండలంలో నిర్వహించిన 366 రకాల పనుల నిర్వహించామన్నారు.ఈ తనిఖీల్లో మండల వ్యాప్తంగా 450 మొక్కలు చనిపోయినట్లుగా సామాజిక తనిఖీలో గుర్తించారు వీటి స్థానంలో మళ్లీ మొక్కలు నాటాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా ఎన్ఎంఎంఎస్‌యాప్ అటెండెన్స్‌కు మస్టర్ అటెండెన్స్‌లో జరిగిన తేడా చనిపోయిన మొక్కలు మొత్తంగా 96 వేలు తేడా గుర్తించామన్నారు.చనిపోయిన మొక్కల స్థానంలో మళ్లీ నాటుతామన్నారు.అటెండెన్స్ యాపు జాప్యాన్ని సరి చేస్తామని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది అధికారులకు తెలిపారు.వివిధ గ్రామాల వారిగా నివేదికను చదివి వినిపించారు.మస్టర్‌లో సంతకాలు లేకుండా ఉపాధికూలీలకు వేతనాలు చెల్లించొద్దన్నారు. ఉపాధికూలీలకు జాబ్‌కార్డులు అందజేయాలని, జాబ్‌కార్డులను అప్‌డేట్ చేయాలన్నారు. ఉపాధిపనుల్లో ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని, లోపాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ మేనేజర్ ప్రవీణ్,అంబుడ్స్‌మెన్ లచ్చీరాంనాయక్, ఏపీఓ ఆషారాణి,డీఓ అన్సర్, ఎంపీడీఓ ఉమేష్‌చారి,ఎంపీఓ సందీప్‌కుమార్, ఎస్ఆర్పీ కల్యాణి, ఏపీఓలు ఉపేందర్, శైలజ, ఈసీ నగేశ్, టెక్నికల్ అసిస్టెంట్లు యాదమ్మ దీపిక, నాగమణి,సుధీర్‌రెడ్డి, రత్నారెడ్డి పాల్గొన్నారు.



భద్రారెడ్డి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడకు చెందిన ఆర్టీసీ కండక్టర్ గుర్రం భద్రారెడ్డి అకాల మృతి చెందారు.కాగా ఆయన మిత్రులు 1999-2000 బ్యాచ్‌కు చెందిన వారు రూ.2లక్షల ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ బ్యాచ్ లో ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారిలో భద్రారెడ్డి ఒకరు. వీరిలో ఎక్కువ మంది ఉపాధ్యాయులుగా, కొంతమంది వివిధ విభాగాల్లో స్థిరపడినవారూ ఉన్నారు.ఈ క్రమంలో మిత్రుడు భద్రారెడ్డి ఆ కాలం మరణానికి స్పందించిన బ్యాచ్ సభ్యులు కుటుంబానికి ఏదో విధంగా అండగా నిలబడాలని నిర్ణయించుకున్నారు.ఈ నేపథ్యంలో కుటుంబానికి సాధ్యమైనంతలో అండగా నిలబడాలని భావించిన మిత్ర బృందం రూ.2లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.



మానసికధైర్యాన్ని ఇచ్చింది: కుటుంబ సభ్యులు.

భద్రారెడ్డి భౌతికంగా మధ్య లేకపోవడంతో పాటు కుటుంబానికి తీరనిలోటని, ఇలాంటి సందర్భంలో స్నేహితులుగా ముందుండి సహాయం అందించడం ధైర్యాన్ని ఇచ్చిందని కుటుంబ సభ్యులు అభిప్రాయపడ్డారు.చేయూత అందించిన వారిలో స్నేహితులు డైట్ నేరేడ్మెట్ 1999-2001 బ్యాచ్‌కు చెందిన మహేందర్‌రెడ్డి, భరత్ భూషణ్, వెంకటేశ్వర్లు, శ్రీమన్నారాయణ, రాఘవేందర్‌రెడ్డి , శ్రీనివాసులు, ఉమాపతి తదితరులు ఉన్నారు.

పట్టభద్రుల అవగాహనా సదస్సు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు హక్కు వినియోగం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మందడి నాగార్జున్‌రెడ్డితో పాటు వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలిగా శకుంతలారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేటజిల్లా అధ్యక్షురాలిగా హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన కేతిరెడ్డి శకుంతలారెడ్డి ఎన్నికయ్యారు.ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్ జి దేశాయి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.శకుంతలారెడ్డి గరిడేపల్లి మండలం కొండాయిగూడెం గ్రామం స్వస్థలం కేతిరెడ్డి లచ్చిరెడ్డి ఫౌండేషన్ పేరుతో హుజూర్‌నగర్ నియోజక వర్గంలో అనేక సేవాకార్యక్రమాలు నిరుపేదలకు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందజేశారు. తెలంగాణ కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. మహిళా కాంగ్రెస్ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఆర్డికోఆర్డినేటర్‌గా పనిచేస్తూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం విశేష రీతిలో కృషిచేశారు. గరిడేపల్లి మండలంలో పార్టీ బలోపేతానికి చేసిన కృషికి ఆమెకి ఈ పదవి దక్కింది.ఈ సందర్భంగా శకుంతలారెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ మరింత బలోపేతానికి కృషిచేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.





సీపీఎస్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలంలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను తహసీల్దార్ సైదులుగౌడ్ శుక్రవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె..యూనస్,నేరేడుచర్ల,పాలకవీడు సీపీఎస్ ఉద్యోగుల సంఘం బాధ్యులు రాంబాబు, ప్రసాద్, నాగరాజు, డివిజన్ బాధ్యులు ప్రగాఢ శేఖర్, మారేపల్లి ప్రదీప్, ఎస్‌కెజానీ, సందీప్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు కాకి దయాకర్‌రెడ్డి విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మాజీ ఎంపీపీ,మలిదశ తెలంగాణ ఉద్యమనేత కాకి దయాకర్ రెడ్డి విగ్రహావిష్కరణ నేడు ఆత్మకూర్‌ఎస్ మండలకేంద్రంలో నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు కాకి కృపాకర్ రెడ్డి, జార్జిరెడ్డి తెలిపారు.శుక్రవారం వారు స్థానికంగా మాట్లాడుతూ మండలంలో పార్టీలకతీతంగా 40ఏండ్లుగా సేవలందించిన కాకి దయాకర్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేలు హాజరుకానున్నట్టు తెలిపారు.కాకి దయాకర్‌రెడ్డి అభిమానులు, పార్టీ నాయకులు హాజరుకావాలని కోరారు.

వివేకానందున్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వామి వివేకానంద సమితి ఆధ్వర్యంలో జరిగిన వివేకానంద 162 వ జయంతి వేడుకలలో ఆమె మాట్లాడారు.యువత ఎన్ని కష్టాలు ఎదురైనా సరే విజయం సాధించడంలో వెనకడుగు వేయొద్దన్నారు. వివేకానంద చిన్న వయస్సులోనే విదేశాలకు వెళ్లి భారతదేశం, ధర్మం గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు తెలియజేశారని పేర్కొన్నారు.నేటి యువత దేశ నిర్మాణంలో ముందు నిలవాలన్నారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, ఉపన్యాస, వకృత్వపోటీలలో విజేతలకు ఆమె బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో వివేకానంద ఉత్సవసమితి అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, మున్సిపల్ మాజీ చైర్మెన్ జుట్టు కొండ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి వెంకటరెడ్డి, కౌన్సిలర్ తాహేర్‌పాషా,నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్, సుంకర రమేష్, చల్లమల్ల నర్సింహ, పెండెం చంద్రశేఖర్, పాండురంగాచారి, కర్నాటి కిషన్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, సీఐ రామలింగారెడ్డి అన్నారు.పట్టణంలోని వివేకానందసెంటర్‌లో వివేకానందుడు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులతో పాటు యువత మేధాశక్తి ఎంతో అవసరం అన్నారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పట్టణ ప్రముఖులు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గెల్లి రవి, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలిశెట్టి నర్సింహారావు, గుండా రమేష్, పస్య శ్రీనివాస్‌రెడ్డి, పాలకూరిబాబు, గుండువెంకటేశ్వర్లు, కోట సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో..

అదేవిధంగా పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శిరీష లక్ష్మణ్‌రావు,కరస్పాండెంట్ పస్య శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాళ్లు మట్టపల్లి రవీందర్, సీహెచ్.బాలు పాల్గొన్నారు.

సూర్యాపేటకలెక్టరేట్: నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిజాతీయ యువజన దినోత్సవం ఆధ్వర్యంలో ఎస్వీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్వీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడని అన్నారు.ఈ రోజు యువతను పట్టుదలతో ప్రోత్సహించడం, జీవితంలో గొప్ప లక్ష్యాలను సాధించడం కోసం కూడా ఉద్దేశించబడిందన్నారు. దేశంలోని యువత మంచికోసం తమను తాము అంకితం చేసుకుంటే దేశం తప్పకుండా అభివృద్ధి చెందుతుందని కోరారు. తదుపరి యువత ట్రాఫిస్ పోలీస్ శాఖ వారి సమన్వయంతో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని గాంధీపార్క్ వరకు ర్యాలీగా వెళ్లి రోడ్డు భద్రత అనే అంశం పై అవగాహన కల్పించారు. ట్రాఫిలిక్ పోలీస్ ఎస్ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్‌లో మాట్లాడడం ద్వారా పరధ్యానాన్ని నివారించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి వెంకటొరెడ్డి,ఆర్ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ముత్యాలకిషన్, మహిళా సాధికారత కేంద్రం డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య, జెండర్ స్పెషలిస్టులు రేవతి, వినోద్, ఇరుగుమధు, చందు పాల్గొన్నారు.

తిరుమలగిరి :మున్సిపల్‌కేంద్రంలోని మార్కెట్‌యార్డ్ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరు లక్ష్మయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మందడి పద్మారెడ్డి, కోశాధికారి సురేష్, సభ్యులు అయితశ్రీనివాస్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సామేశ్, డాక్టర్ సుందర్, బసవరినరసయ్య, మద్దూరి రాములు తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేటలో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | జనవరి 13. 2024 | www.navatelangana.com

అమరుల ఆశయాలను సాధిస్తాం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



అమరుల ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దంతాగోని పెద్దలు,పిట్ట రాములు అన్నారు. గురువారం రాత్రి మండలంలోని పుట్టపాక గ్రామంలో కొత్త శంకరయ్య 21 వ వర్ధంతి, కర్నాటి నరసింహ ప్రథమ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. .మరిన్ని ప్రజా ఉద్యమాలను నిర్వహించడం ద్వారానే అమరుల ఆశయాలు నెరవేరుతాయన్నారు. కార్యకర్తలు అమరుల ఆశయ సాధనకోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బోయిని మల్లేశం, పంకర్ల యాదయ్యపిట్ట రామచంద్రం,కొత్త శ్రీకాంత్, కర్నాటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మాజీ మంత్రి రేవన్నకు ఘన స్వాగతం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



హైదరాబాద్ పర్యటనలో భాగంగా శుక్రవారం, శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న కర్ణాటక మాజీ మంత్రి రేవన్న దంపతులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, కౌన్సిలర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

- జోరుగా పతంగుల అమ్మకాలు
- యాదాద్రి భువనగిరి జిల్లాలో సంబరాలు

నవతెలంగాణ-భువనగిరి



సంక్రాంతి పండుగ సంబరాలు భువనగిరిలో అబ్బురపరిచే విధంగా ప్రజలు జరుపుకుంటారు. సంక్రాంతి అనగా నూతన క్రాంతి . సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారు. ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. మనకు పన్నెండు రాశులు ఉన్నాయి. ఆ పన్నెండు రాశులలోకి సూర్యుడు ప్రవేశించే క్రమంలో మనకు పన్నెండు సంక్రాంతులు వస్తాయి. సూర్య సంక్రమణం జరిగేటపుడు సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ సంక్రాంతి అంటారు. ఇలా ప్రతి మాసం ఒక సంక్రాంతి ఉంటుంది. సౌరమాన క్యాలెండరులో ప్రతినెల ఒక సంక్రాంతితో ప్రారంభమవుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్టాలలో ప్రముఖంగా జరుపుకుంటారు . తెలంగాణలో పతంగుల పండుగ పెద్ద ఎత్తున జరుపుకుంటారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారు. హరిదాసులు, గంగిరెద్దుల వాళ్ల ఇంటింటికి తిరుగుతారు. మూడు రోజులపాటు తమ ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులు వేస్తారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. ఈ మూడు రోజులలో మొదటి రోజు భోగిమంటలతో, పొంగలి, పిండివంటలతో, రెండవ రోజు రుచికరమైన మాంస వంటకాలతో జరుపుకుంటారు. 3వ రోజు బొమ్మరిల్లు అందులో పరమాన్నం, మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది. మూడు రోజులు పాటు ఆ వంటకాలను వంశ మూల పురుషులకు, మృతి చెందిన తల్లిదండ్రులకు విస్తరాకులు పెట్టి ముందు పెడతారు. జిల్లాలో పలు పాఠశాలల్లో కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించారు తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు పెద్దఎత్తున గ్రామీణ క్రీడలకు వ్యాసరచన పోటీలకు శ్రీకారం చుట్టారు .అందులో భాగంగా గ్రామీణ వాతావరణం ఉట్టిపడే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రోటరీ క్లబ్ వాళ్ళ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ చేశారు. భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు కేంద్రాల్లో ముగ్గుల పోటీలతోపాటు క్రీడల పోటీలు ఏర్పాటు చేశారు.

జోరుగా పతంగులు

జిల్లాలో జోరుగా పతంగులను ఎగురవేస్తున్నారు. పతంగులను గాలిలో ఎగురవేసి ఇతరుల పతంగులను కట్ చేసే విధంగా మాంజాలను వాడుతారు ముంబాయి, హైదరాబాద్, కలకత్తా నుండి పెద్ద ఎత్తున చరకాలు, దారం, పతంగులు, మాంజాలు జిల్లాకుదిగుమతి అయ్యాయి. భువనగిరి జిల్లా కేంద్రంలో హోల్‌సెల్ వ్యాపారాలు జరుగుతాయి. ప్రస్తుతం యువత ప్రత్యేకమైన మాంజాలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకొని సీజన్ వ్యాపారం చేస్తున్నారు.

ఎన్నెన్ని రకాలో

హైదరాబాదులోని దూల్‌పేట్ పేరు చెప్తేనే పతంగులు గుర్తుకు వస్తాయి. పతంగులో ఎన్నెన్నో రకాలుగా తయారు చేస్తారు. తోక పతంగుల నుండి డోరీ పతంగుల వరకు పలు డిజైన్లలో చేస్తారు. నామం, లంగోట్, గుడ్లు, చాప ,టోపీ, రొట్టె పెంక తదితర డిజైన్లు తో ప్రత్యేకంగా తయారు చేస్తారు. వాటిని డోరీలు, కడే కం, అద్దా, చాట అనే పేర్లు ఉంటాయి.

కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి నియోజకవర్గంలోని బీబీనగర్ , భువనగిరి మండలాలకు చెందిన షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం పట్టణంలోని భద్రాద్రి ఫంక్షన్‌హాల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి లబ్దిదారులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందేందుకు కృషి చేసినందుకు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వారితో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, ఆర్డీవో అమరేందర్, తహసీల్దార్ అంజిరెడ్డి, సర్పంచ్ ఎలిమిటి కృష్ణారెడ్డి, ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, కునూరు ఎంపిటిసి పాశం శివానంద్, ఎస్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా నాయకులు చిన్నం శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండలంలోని పీపల్ పహాడ్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని శుక్రవారం భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గొంగిడి మనోహర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. స్వామి వివేకనంద రాసిన పుస్తకాలను సభా వేదికపై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సహ కార్యదర్శి గణపురం రాజేశ్వర్ రెడ్డి సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ ఏనుగు సుధాకర్ రెడ్డి టెలికాంబోర్డు అడ్వైజరి మెంబర్ రమణగోని శంకర్ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, సర్పంచ్ రాణిరంగారెడ్డి, ఎంపీటీసీ దోసపాటి జ్యోతి జంగయ్య గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని బాట యువతకు ఆదర్శం

నవతెలంగాణ-చౌటుప్పల్



వివేకానందుని బాట యువతకు ఆదర్శప్రాయమని మారేపల్లి మల్లారెడ్డి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ధరణిరెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మారేపల్లి మల్లారెడ్డి జూనియర్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లికార్జున విద్యాసంస్థల చైర్మన్ మారేపల్లి మల్లారెడ్డి అధ్యక్షతన కార్య క్రమం నిర్వహించారు. విద్యానగర్ బ్రాంచీ ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ సుధీర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెల్లంకిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి గ్రామంలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్య వ్యవసాయ బ్యాంకింగ్ సంబంధిత అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలోని రైతుల వ్యవసాయ క్షేత్రం వద్ద వ్యవసాయంలో డ్రోన్ల ఉపయోగాల గురించి, పనిచేసే విధానం గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రవ్వ అనసూయ, ఎంపీటీసీ ఎర్రోల్ల లక్ష్మమ్మ, వార్డు సభ్యులు నకిరేకంటి ఎల్లయ్య ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాచకొండ కృష్ణ, పిట్టల అశోక్, తాటిపాముల శివకృష్ణ, మాదూరి ప్రభాకర్ రావు, లింగస్వామి, గట్టు బాల్ రెడ్డి, కిషోర్ వర్మ, పోషబోయిన అంజయ్య, చిక్క బాబురావు, గంజి శ్రీను పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు విజయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ పట్టణంలో జరుగుతున్న 49వ జూనియర్ బాలబాలికల అరాష్ట్రస్థాయి, కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజట్టు పైన యాదాద్రి భువనగిరి బాలుర జట్టు7 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. విజేతలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులను అభినందించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, కోశాధికారి జి.కుమార్, వినోద్, నాగేశ్వరరావు, రామ్, కొండల్, బాలుర కోచ్ వడిసెల ప్రదీప్‌గౌడ్, మేనేజర్ సందీప్, బాలికల కోచ్ సురేందర్, మేనేజర్ నరేష్, సహిన అసోసియేషన్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్ ఉన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా శ్రీకాంత్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కనుకుంట్ల శ్రీకాంత్ శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ నానియమాకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిష్టి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలిమినేటి సురేష్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకనూరి మహేందర్, పడిగెల ప్రదీప్, చిక్కుల వెంకటేష్, ఏడుమేకల మహేష్, నోముల తరుణ్, లకావత్ సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లా వద్ద ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, పిసిసి డెలికేట్ మెంబర్ తంగాలపల్లి రవికుమార్, పోత్తం శెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, జిల్లా నాయకులు నుచ్చు నాగయ్య యాదవ్, వడిచెర్ల కృష్ణ యాదవ్, ఫకీర్ కొండల్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎల్లంల జంగయ్య యాదవ్, చిన్నం శ్రీనివాస్, బెండ శ్రీకాంత్, ఎడుమేకల మహేష్, స్టాన్లీ, రమేష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని టేకులసోమారంలో అప్పటి భువనగిరి పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత రాష్ట్ర రోడ్లు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంజూరు చేసిన రూ.15 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణపనులను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ప్రముఖ పారిశ్రామిక వేత్త చేగురి మల్లేశం ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేగురి బిక్షపతి, అజ్మా లస్ బాబా బాబా, ఎంపిటిసి కార్యకర్తలు, మల్లేశం యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద బోధనలు ప్రపంచానికి మార్గదర్శకం

- భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

స్వామి వివేకానంద జీవన విధానం, బోధనలు యావత్ ప్రపంచానికి మార్గదర్శకమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగేతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే.



భువనగిరి...

జెండగే మాట్లాడుతూ... స్వామి వివేకానంద మాటలు రాబోయే తరాలకు అత్యంత స్ఫూర్తినిచ్చే సూక్తులని, గమ్యం చేరేవరకు విశ్రమించవద్దని, అలుపెరుగని ప్రయత్నాలతోనే గెలుపును నిర్దేశించుకోవచ్చునని అన్న అయన మాటలు ఎప్పటికీ అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎస్.వెంకట్ రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ అధికారి ధనంజనేయులు,



ఆలేరుటౌన్...

మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, స్థానిక యం.పి.పి. నరాల నిర్మల, పర్వతారోహకురాలు అన్విత రెడ్డి, జిల్లా అధికారులు, యువతి యువకులు, ఎన్సీసీ క్యాడెట్లు, ప్రజలు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విభాగం విద్యార్థులు రైల్వే గేట్ వద్ద వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి వివేకానంద విగ్రహ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఉపాధ్యాయులు దూడల వెంకటేష్, ఎన్‌సీసీ కాడెట్లు శ్రీజశ్విని, భాను, భావిక, శివకృష్ణ, శివకార్తీక్, వైష్ణవి, అఖిల, భావిక, సంగీత్,విజయ్, సౌమ్య ప్రజా సంఘాల సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద ఆశయాల సాధనకు యువత కృషి చేయాలి

బొమ్మలరామరం : వివేకానంద ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.బొమ్మలరామారం మండలంలోని తూముకుంట గ్రామంలో వివేకానంద విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేటి యువత వివేకానంద ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మన్నెం నరేందర్‌రెడ్డి, సురేష్, శ్రీశైలం, లక్ష్మణ్ వెంకటేష్, నరసింహులు, రాజు ,రమేష్ ,నవీన్, తదితరులు పాల్గొన్నారు..

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ముటుకులోజు దయాకరచారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొప్పిడి రాము, జిట్టా కృష్ణ, ఎమ్‌డి.అస్లామ్, చింతల గణేశ్, రావుల



చౌటుప్పల్...

లింగస్వామి, వీరమల్ల నర్మద, మిద్దెల వీరేశం, కేతరాజు శేఖర్, ఉబ్బు నర్సింహా, బొల్లమోని మల్లేశం, గ్యార సుధాకర్, కొయ్యడ లింగస్వామి, శివ, సాయి, అరవింద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రాజపేట : మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఆడెపు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కైట్ ఫెస్టివల్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో పట్టణంలోని గుట్ట వద్ద కైట్ ఫెస్టివల్‌ను శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ సంస్కృతిలో భాగంగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తారన్నారు. అందరికిసంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భువనగిరి గుట్ట పనులు త్వరలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో ప్రారంభం అవుతాయని గుట్ట పై ఎక్కడానికి రోప్ వే నిర్మాణం జరుగుతుందన్నారు. . ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, తెలంగాణ హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు సద్ది వెంకట్ రెడ్డి,సెంట్రల్ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షులు పక్కిరు కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, తంగెలపల్లీ రవికుమార్, బర్రె జహంగీర్, బీస్కుంట్ల సత్యనారాయణ, మహేందర్ పాల్గొన్నారు.

సీఎం నోట రాచకొండ అభివృద్ధి మాట

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



తెలంగాణ నూతన ముఖ్యమంత్రి నోట రాచకొండను అభివృద్ధి చేయొచ్చు అనే మాట వినపడింది. ఇటీవల హైదరాబాదులో ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. అమరావతి నగరాన్ని అభివృద్ధి చేసినట్లుగానే రాచకొండను ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దే అవకాశాలు ఉన్నాయన్నారు. రాచకొండ గుట్టలు50 వేల ఎకరాలు విస్తరించి ఉన్నాయని ఇక్కడ పెట్టుబడులు రాచకొండ హైదరాబాదు, సికింద్రాబాద్, సైబరాబాద్ పట్టణాలు అనుకుని ఉందన్నారు. హైదరాబాదుకు అతి సమీపంలో ఉన్న రాచకొండ అతి సుందరమైన కొండలని ఇక్కడ పెట్టుబడులు పెట్టడం ద్వారా మరో ఆధ్యాత్మిక అందమైన నగరం తీర్చిదిద్దొచ్చన్నారు. పారిశ్రామిక, ఆధ్యాత్మిక వేత్తలు పునరాలోచించుకొని రాచకొండను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దాలని అందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని సూచించారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలం బిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి, రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్ అన్నారు. ఆలేర్ పట్టణంలో న్యూడెమోక్రసీ కార్యాలయంలో అఖిల భారత రైతు కులీ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం మామిడాల సోమయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కొత్తరుణాలివ్వాలని, రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని, వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటును సరఫరా చేయాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందిం చాలని, పంట నష్టపో యిన రైతులకు నష్టపరి హారం అందించా లని, ధరణి పోర్టు వెంటనే సరి చేయాలని తీర్మానా లు చేశారు. ఈ కార్య క్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడా లసోమ య్య, ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, ప్రధాన కార్యదర్శి కళ్లేపు అడవయ్య, సహాయ కార్యదర్శి మాలోత్ మోతిలాల్, కోశాధికారి నేరేడు స్వామి, కార్యవర్గ సభ్యులు బొమ్మ కంటే శీను , వీరమల్లు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే అవార్డు అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం



భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రి బాయి పూలే 193 వ జయంతి సందర్భంగా సావిత్రి బాయిపూలే అవార్డుకు ఎన్నికైన మండలంలోని మర్యాల గ్రామ జెడ్పీహెచ్ఎస్ మహిళా ఉపాధ్యాయులు నిర్మల జ్యోతి, మల్యాల మోడల్ స్కూల్‌కు చెందిన వినోధరాణిలకు శుక్రవారం రవీంద్ర భారతిలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అవార్డులు అందజేశారు. వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజసభ్యులు ఆర్ కృష్ణయ్య యాదవ్, జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి, శాతావాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.


మల్లేశంకు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-భువనగిరి

పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, గీతాంజలి, శ్రీ గాయత్రి, రాఘవేంద్ర ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రయివేటు జూనియర్ కళాశాల రాష్ట్ర నాయకులు సింగన బోయిన మల్లేశం జన్మదిన సందర్భంగా శుక్రవారం ట్రస్మా జిల్లా అధ్యక్షులు పగిడాల జలంధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరెస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి,అధ్యాపకులు డి. సత్యనారాయణ, రాము పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోనిచందన పాఠశాల, శ్రీ గాయత్రి విద్యాసంస్థలు, కళాశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం భోగి, సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వెలిగించారు. చిన్నారులకు భోగి పండ్లు పోశారు. హరిదాసులు, గంగిరెద్దుల వారి వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నారు. రకరకాల రంగులతో విద్యార్థినులు ముగ్గులు వేశారు. గాలిపటాలు ఎగురవేశారు. విద్యార్థినులకు నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో చందన పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డి, డిగ్రీ, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాళ్లు చెన్నగాని ఆంజనేయులు, ఆదినారాయణ, పాఠశాల ఇన్‌ఛార్జీ త్రిశాలాదేవి, ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, పద్మ, రేణుక, గీత, జగదీశ్వరి, అర్చన, కవిత, స్రవంతి పాల్గొన్నారు.

గాయపడిన గీత కార్మికున్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలం తక్కెల్లపాడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు నర్సింగుల సోమయ్య నిన్న తాటిచెట్టుపై నుండి జారీ కిందపడి గాయల పాలూకావడంతో సీపీఎం పార్టీ బృందం వారిని శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం, ఆ కుటుంబానికి భరోసా ఇవ్వడానికి 5 లక్షల రూపాయల ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రవినాయక్, గీత సంఘం జిల్లా కార్యదర్శి సితారాములు, మండల నాయకులు చౌగాని వెంకన్న, శాఖ కార్యదర్శి గజ్జి శేఖర్, నాయకులు నాగయ్య, మదనచారి తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో భేటీ పడావో

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో భేటీ బచావో బేటి పడావో మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. దేవరకొండ పట్టణంలోని జంగాల కాలనీ, మడమడక, గొట్టిముక్కల, ముదిగొండ, సేరిపల్లి పెద్ద తండా, భవ్య భావోజి తండా, కొండ భీమనపల్లి, తూర్పుపల్లిలో అవగాహన కల్పించారు. చైల్డ్ మ్యారేజ్ చేయడం వల్ల కలిగే నష్టాల గురించి, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలంటే అది విద్యతోనే సాధ్యమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కతీజ బేగం, సైల్ దేవరకొండ ఇన్చార్జి ఎస్సై వెంకటయ్య, సూపర్వైజర్స్ రాధా, చిట్టెమ్మ, విజయలక్ష్మి ,వివిధ అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

విహారయాత్రలో కౌన్సిలర్లు

- 32 లో ఒక్కరూ తక్కువైనా కష్టమే
- 15 రోజుల ఖర్చులు మోపెడు
- అవిశ్వాసం నిలబడేనా...?



నవ తెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 27 న మున్సిపల్ చైర్పర్సన్,వైస్చైర్మెన్లపై నిర్వహించే అవిశ్వాసం ఎపిసోడ్ కొంతమంది కౌన్సిలర్లకు వరంగా మారింది.చైర్పర్సన్, వైస్చైర్మెన్ పదవులు ఆశిస్తున్న వారి తోడ్పాటుతో వారు విహారయాత్రలో విహరిస్తున్నారు సంక్రాంతి పండుగను కూడా వారు టూర్లోనే ఎంజాయ్ చేసే అవకాశం ఉంది.ఈ క్రమంలో పరిశీలిస్తే....బీఆర్ఎస్ నాయకుడు దిలీప్రెడ్డి తన భార్య 31 వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిలను మున్సిపల్ చైర్పర్సన్గా చేయాలనే తలంపుతో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీలకు చెందిన 32 మంది కౌన్సిలర్లను టూరుకు తీసుకెళ్లిన విషయం తెల్సిందే.వీరు ఇచ్చిన అవిశ్వాసం నోటీసుతో మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణ, వైస్చైర్మెన్ పుట్టా కిషోర్లతో పాటు మిగతా కౌన్సిలర్లు కూడా షాక్కు గురైన విషయం తెలిసిందే ఈ క్రమంలో బీఆర్ఎస్లో మిగిలిన కౌన్సిలర్లు చెల్లాచెదరు కాకుండా ఉందేందుగాను ఎమ్మెల్యే జగదీశ్రెడ్డి హైదరాబాదులో హితబోధ చేసినట్లుగా తెలుస్తుంది. దీంతో అవిశ్వాసాన్ని ఎదుర్కొనేందుకు వీరు సమాయత్తమవుతున్నారు.ఇదిలా ఉండగా 32 మంది సంతకాలతో కూడిన అవిశ్వాస నోటీస్ తీర్మానాన్ని కలెక్టర్ వెంకట్రావ్ సంతకాలను పరిశీలించాల్సిందిగా కమిషనర్ రామాంజనేయరెడ్డికి పంపించారు. పరిశీలించిన కమిషనర్ అవిశ్వాసం నోటీస్ లో పెట్టిన సంతకాలు కార్యాలయంలో గల సంతకాలు ట్యాలీ కావడంతో అవి సరైనవని తిరిగి కలెక్టర్కు పంపించారు.వెంటనే కలెక్టర్ 47 మంది కౌన్సిలర్లకు అవిశ్వాసంపై నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో మున్సిపల్ అధికారులు కౌన్సిలర్ల నివాసాలకు చేరుకొని నోటీసులు అందజేశారు. అందుబాటులో లేని వారికి నివాసాలకు నోటీసులు అంటించి వాటిని ఫోటోలు తీసి కౌన్సిలర్లకు వాట్సప్ చేశారు. కాగా ఈనెల 27వ తేదీన 11 గంటలకు చైర్పర్సన్, ఒంటి గంటకు వైస్చైర్మెన్లపై అవిశ్వాసం ఓటింగ్ నిర్వహించనున్నారు. తప్పనిసరిగా 47 మంది హాజరు కావాల్సి ఉంది.అదేవిధంగా అవిశ్వాసం పెట్టిన 32 మంది కౌన్సిలర్లు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుంది. 32 మందిలో ఒక్క కౌన్సిలర్ హాజరు కాకపోయినా అవిశ్వాసం వీగిపోయే అవకాశం ఉంది.అవిశ్వాసం నిర్వహణ అంతా కూడా కలెక్టర్ పర్యవేక్షణలో జరగనున్నది. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ తన కౌన్సిలర్లకు విప్ జారీ చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిసింది.అదేవిధంగా అవిశ్వాసాన్ని ఎదుర్కొని చైర్పర్సన్ స్థానాలను కోల్పోకుండా ఉండేందుకుగాను ఎమ్మెల్యే జగదీశ్రెడ్డి ప్రయత్నాలుచేస్తున్నట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం నెలకొంది. ఇదిలా ఉండగా ఒకవేళ విప్ను ధిక్కరించి ఓటింగ్లో పాల్గొంటే కౌన్సిలర్ పదవులను వారు కోల్పోయే అవకాశం ఉంది.ఇది కాక వైస్చైర్మెన్ పదవిపై పలువురు కౌన్సిలర్లు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. వైస్చైర్మెన్ పదవికి ప్రధానంగా కాంగ్రెస్ నుండి కక్కిరేణి శ్రీనివాస్ పేరు వినిపిస్తుండగా అనూహ్యంగా ఆ పార్టీకి చెందిన బైరు శైలేందర్గౌడ్, బాలుగౌడ్తో పాటు బీఆర్ఎస్ ఇంకా పటేల్ రమేష్ రెడ్డి వర్గంలో పలువురు వైస్చైర్మెన్ పదవిపై ఫోకస్ పెట్టారు.ఈ నేపథ్యంలో ఒకవేళ అవిశ్వాసం వీగిపోతే తిరిగి పాతవారే కొనసాగే అవకాశం ఉంది. అదేవిధంగా ఇక అవిశ్వాసం నిర్వహించే అవకాశం ఉండదు.ఇది గాక తిరిగి పాతవారే చైర్పర్సన్, వైస్చైర్మెన్గా కొనసాగే అవకాశం ఉంది.ఏది ఏమైనప్పటికీ అవిశ్వాసం ఎపిసోడ్ రానురాను మరింతగా హీటెక్కిస్తోంది. మరి ఈ క్రమంలో మున్ముందు టూర్కెళ్ళిన శిబిరంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి.



పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- గతంలో ఓటు వేసిన వారు కూడా నమోదు చేసుకోవాలి
- ఏప్రిల్ 4న తుది జాబితా
- 20, 21తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంకు 01 నవంబర్ 2023 కంటే ముందు 3 సంవత్సరాలకు డిగ్రీ ఉత్తీర్ణత చెందినవారు ఓటర్గా నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. లోకల్ ప్రాంతంలో నివాసితులై ఉండాలన్నారు. గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంకు సంబంధించి ప్రతి ఎన్నికకు నూతన ఓటర్ జాబితా తయారు చేస్తామని కావున, ఇంతకు ముందు కూడా ఓటరుగా ఓటు వేసిన వారు కూడా తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంకు దరఖాస్తులను తహశిల్దార్ ఆఫీస్ లో స్వయంగాగాని లేదా ceotelangana.nic.in అనే వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేదీ వరకు స్వీకరించి, ఫిబ్రవరి 24వ తేదీ నాడు ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉన్నట్లయితే ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు స్వీకరిస్తామని ఆమె తెలిపారు. మార్చి 29 వరకు పరిశీలించి ఏప్రిల్ 4వ తేదీ నాడు తుది జాబితా విడుదల చేస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ 2024 లో బాగంగా ఓటరుగా నమోదు చేసుకునేవారు 1 జనవరి 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 20, 21 తేదీలలో అన్ని పొలింగ్ బూత్లలో ఓటర్ నమోదు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు, బిఎల్ఓలు పోలింగ్బూత్ల్లో అందుబాటులో ఉంటారని, అర్హులైన ఓటర్ లు ఓటర్ జాబితా లో ఓటర్ గా నమోదుకు, మార్పులు, చేర్పులకు నిర్ణీత దరఖాస్తు ఫారంల్లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని కలెక్టర్ వివరించారు.పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలు ప్రచార సామాగ్రి, వాహనాలు, మొదలగు వస్తువుల రేట్లకు కు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో ఆమోదించడం జరిగింది అని ఆమె ప్రకటించారు. ఈ సమావేశంలో పి. నర్సిరెడ్డి (సిపిఎం), శంకర్ నాయక్ (కాంగ్రెస్), గుమ్మల మోహన్ రెడ్డి (కాంగ్రెస్), బక్క పిచ్చయ్య (బిఆర్ఎస్), ఒంటేపాక యాదగిరి (బిఎస్పి), పోతేపాక లింగస్వామి (బిజెపి), మహమ్మద్ అహ్మద్మాలిక్ (ఏఐఎంఐఎం), తదితరులు పాల్గొన్నారు



మిర్యాలగూడ

ఘనంగా వివేకానంద స్వామి జయంతి వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

వివేకానంద స్వామి 161 జయంతి సందర్భంగా పట్టణంలో వివేకానంద జయంతి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ భూమి పూజ కార్యక్రమం మున్సిపల్ చైర్ పర్సన్ తిరునగర్ భార్గవ్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ దేశం యొక్క ఆధ్యాత్మిక విలువలో విశిష్టతలు ప్రపంచ ప్రఖ్యాతి కాంచే విధంగా ప్రపంచానికి వ్యక్తం పరిచిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిలుకూరి రమ దేవి శ్యామ్ ,ఉదయ్ భాస్కర్, సైదిరెడ్డి, విగ్రహ ప్రతిష్టాపన సమితి గౌరవ అధ్యక్షులు చీదేల సత్యనారాయణ, అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొలిశెట్టి బిక్షపతి, రామ్ కుమార్, మదన్మోహన్ , కరుణాకర్, ఏ సుధాకర్, గంజి సుధాకర్, తిప్పన వెంకటేశ్వర్ రెడ్డి,డైమండ్ శ్రీను,మురారి, చంద్రయ్య ,శ్రీనివాస్ రెడ్డి ,రేపాల పురుషోత్తంరెడ్డి, సోమలింగం, గూడూరు శ్రీనివాస్, లక్ష్మణ్ సింగ్గారు, భద్రయ్య లక్ష్మీనారాయణ, కోటయ్య శేఖర్ రెడ్డి, రాపర్తి శ్రీనివాస్, పేద్దబోయిన వెంకట్ రమణ, పెద్ద బోయిన రామకృష్ణ,రావుల నాగరాజు, పందిరి మధు,కాటం ఉదయ్, అజయ్ ,మాషెట్టి రాజేష్, బాలకృష్ణ,చరణ్, వినయ్, షశి కుమార్ ఉన్నారు.

కెయస్యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ యూత్డే

ఈరోజు కె యస్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టు ఆధ్వర్యంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ టి. వెంకటరమణ అధ్యక్షతన నేషనల్ యూత్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ యస్ హరిబాబు మాట్లాడుతూ స్వామి వివేకానందుని వాక్కులు యువతలో స్ఫూర్తి, వికసిత్ భారత్ లక్ష్యసాధనకు యువతే కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ కోటయ్య తెలుగు లెక్చరర్ హేము నాయక్, శ్రీనివాస చారి, శ్రీలత విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు

నార్కట్పల్లి: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మహాత్మాగాంధీ యూనివర్సిటీలో జాతీయ యువజన దినోత్సవాన్ని సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్స్ డైరెక్టర్ డా దోమల రమేష్, పి రవికుమార్, సత్యనారాయణ, భువన, అనిత, షఫీయా, లలిత, కాంతమ్మ రేణుక, సరిత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్:మండలంలోని చందుపట్ల గ్రామంలో వివేకానంద యువజన మండలి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ వెంకన్న, యువజన మండలి అధ్యక్షుడు కొప్పు సతీష్, మాజీ సర్పంచ్ కొమ్ము వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు మలిగిరెడ్డి రంగారెడ్డి, కొప్పు సత్తయ్య, బెజవాడ లక్ష్మీనారాయణ, యువజన మండలి సభ్యులు, కోటగిరి రాధాకృష్ణ, తాడ్వాయి శేఖర్, పుట్ట సాయి, పుట్ట జానీ, కొప్పు సందీప్, పుట్ట రాజు, కొల్లు మహేష్,, కొప్పు భరత్,కొల్లు వివేక్, కొప్పు సందీప్, చెవుగోని రాజశేఖర్, కాటం శంకర్, బూడిగ మహేష్, పుట్ట సంపత్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి:వివేకానంద జయంతిని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం తన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఆర్ జగన్ నాయక్, ఉప సర్పంచ్ గంధం సురేష్, మంగ్యా నాయక్, ఖదీర్, సేవ, రవి, కార్తీక్, వెంకటయ్య పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి

ఆయిల్ ఫామ్, పండ్ల తోటల పై అవగాహన కల్పించాలి

- రుణ సదుపాయం కల్పించి గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలి
- చేపల మార్కెట్ కు ప్రతిపాదనలు రూపొందించాలి
- కలెక్టర్ హరిచందన దాసరి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అయిల్ఫామ్, పండ్లతోటలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. వ్యవసాయ, మత్స్య శాఖ, ఎక్సైజ్ శాఖల అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్, పండ్ల తోటలు, కూరగాయల సాగు చేసేలా రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు. నాబార్డ్ ద్వారా ఆయిల్ తయారీ,వ్యవసాయ సంబంధ సూక్ష్మ, చిన్న పరిశ్రమలు,కోల్డ్ స్టోరేజి యూనిట్ లకు రుణ సదుపాయం కల్పించి యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు సరిపడా ఎరువులు,పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.. క్రాప్ బుకింగ్ యాప్ లో వ్యవసాయ విస్తరణ అధికారులు పంటల నమోదు ఫెర్టిలైజర్ స్టాక్ వెరిఫికేషన్ ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఏ పంటలు వేస్తే ఎక్కువ ఉత్పత్తి వస్తాయో ఆయా అంశాలపై అధికారులకు అవగాహన కోసం పంపించి వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకురావాలని ఆమె అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ ద్వారా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో చేపల మార్కెట్ లు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని,రీ సర్క్యూ లేటరీ అక్వా సిస్టం యూనిట్ లు ఏర్పాటు చేసే చేపల పెంపకం కు ప్రోత్సాహం కల్పించాలని మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, మత్స్య శాఖ అధికారి వెంకయ్య, వ్యవసాయ శాఖ ఏడిలు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ పై సమీక్ష..

మద్యం అక్రమ రవాణా నిరోధించేందుకు చెక్ పోస్ట్ల్లో నిఘా పెంచాలని ఎక్సైజ్ అధికారులను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా కూడా అక్రమంగా మద్యం నిల్వ, సరఫరా, అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున ఎక్సైజ్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

తప్పల్లేకుండా నమోదు చేయాలి



- అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ తప్పుల్లేకుండా పక్కాగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ టి.వీరారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల డేటాఎంట్రీని ఆయన పరిశీలించారు. తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీఓ శ్రీమాలిని, పర్యవేక్షలు జ్ఞానప్రకాష్రెడ్డి ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై...
దేశవ్యాప్త ఆందోళనలు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-భువనగిరి



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, మతోన్మాద విధానాలను నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపి ప్రభుత్వం కార్మికుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. రోజుకో చట్టం, పూటకో నిబంధనలతో శ్రమ దోపిడీ చేస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్లు అమలు చేస్తూ కార్మికుల సంఘటిత శక్తిని విచ్ఛిన్నం చేస్తూ కార్మిక పోరాటాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. మతం పేరుతో కార్మిక వర్గంలో సైతం విభజన తెస్తూ రాజ్యాంగ విలువల్ని కాలరాస్తుందన్నారు. నూతన మోటార్వెహికల్ చట్టం ద్వారా ట్రాన్స్పోర్ట్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరిచకుండా అయోధ్య పేరుతో మత రాజకీయాలు చేస్తూ దేశప్రజల దృష్టిని మళ్లించే కుట్ర చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంబించే అప్రజాస్వామిక కార్మిక, మతోన్మాద నియంతృత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జరిగే నిరసనల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంతకుముందు సంఘం క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాష, గొరిగె సోములు, సహాయ కార్యదర్శులు బోడ భాగ్య, మాయ కృష్ణ, జిల్లా నాయకులు ఆదిమూలం నందీశ్వర్, బొడ్డుపల్లి వెంకటేశం, పోతరాజు జహంగీర్, బత్తుల దాసు, గడ్డం వెంకటేశం పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి గౌడ్

నవతెలంగాణ-సంస్థాన్నారాయణపురం



క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి గౌడ్ అన్నారు. పీఏసీఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దోనూరు జైపాల్ రెడ్డి , గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవితా సాగర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కిడి ధనవంత్ రెడ్డి స్పాన్సర్స్ వ్యవహరిస్తున్న మునుగోడు నియోజకవర్గ స్థాయి వాలీబాల్ ఆటల పోటీలను ఎస్సై రాఘవేందర్ గౌడ్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈనెల 14న ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తామని ఆర్గనైజర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆంగోతు రాజు,ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య,సర్పంచులు జక్కర్తి పాపయ్య,దోనూరు శేఖర్ రెడ్డి,శీను నాయక్ ,టిఆర్ఎస్ నాయకులు లారీ బిక్షం,ఎడ్ల సత్తయ్య, జక్కిడి యాదిరెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, చిలువేరు ముత్యాలు, రాసాల వెంకటేష్, సోమనబోయిన చంద్రశేఖర్, రాచకొండ గిరి, బాకారం నాగరాజు, బొడ్డుపల్లి బిక్షమయ్య, మెగావాత్ నరసింహ పాల్గొన్నారు.

సంప్రదాయాలకు ప్రతీక రంగవల్లులు

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ సాంప్రదాయాలకు రంగవల్లులు ప్రతీకని స్థానిక ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసే స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యాసారపు లక్ష్మి వెంకన్న, గాజుల సుకన్య శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, మాద్రూర్ గ్రామ సర్పంచ్ స్వప్న, మహిళలు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదివే విద్యార్థులకు గురుకుల పరీక్ష రాయడానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ శుక్రవారం ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ గురుకుల విద్యను పేద ,మధ్యతరగతి కుటుంబాల వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నేడు ప్రైవేటు పాఠశాలలో ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల వారి పిల్ల లకు గురుకుల విద్య వరమని, ఐదో తరగతిలో ప్రవేశం లభించే గురుకుల పాఠశాలలో చేరి గొప్ప చదువులు చదివి జీవితంలో పైకి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కౌసల్య , గ్రామ సర్పంచ్ మేడి లింగమ్మ నరసింహ ,పాఠశాల చైర్మన్ మేడి ఉపేందర్, సంస్థ సభ్యులు ఏల్లాచారి,లింగస్వామి,సైదులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా స్వయం ఉపాధి పొందాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మహిళలు ఆర్థికంగా సమయం ఉపాధి పొందాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిహెచ్ పద్మ, రేవతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీతారాంపురం సెక్టర్లో 43వవార్డు అంగన్వాడి కేంద్రంలో, గాంధీనగర్లో మహిళాసాధికారత దినోత్సవం నిర్వహించారు. గర్భిణీలు బాలింతలు మహిళలు కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా స్వయం ఉపాధి పొందే విధంగా శిక్షణ తీసుకోవాలన్నారు. స్వతహాగా ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని రక్తహీనత లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు చేయించుకోవాలని ఆపరేషన్లు చేయించుకోవడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. తప్పనిసరిగా శుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

5

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శనివారం | జనవరి 13. 2024 | www.navatelangana.com

ఎలాంటి తప్పులు లేకుండా డేటా ఎంట్రీ

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-రామన్నపేట

ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీ దరఖాస్తుల కంప్యూటరైజేషన్ చాలా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డాటాఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాటాఎంట్రీ పూర్తయిన తర్వాత జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఆయనవెంట మండల స్పెషల్ ఆఫీసర్ రమణి, తహసిల్దార్ లాల్‌బహదూర్, మండల అభివృద్ధి అధికారి జలంధర్‌రెడ్డి, అధికారులు ఉన్నారు.



సమయపాలన పాటించని డీలర్లపై చర్యలు

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

జిల్లాలోని రేషన్ షాప్, గ్యాస్ డీలర్లు అందరూ విధిగా సమయానికి షాపులను తెరిచి ఉంచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిత్యవసర వస్తువులను సప్లై చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. వెంకటేశ్వర్లు సూచించారు.శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని రేషన్ షాప్ నెంబర్ 37, 44, 48 లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీ డీలర్లు కూడా ప్రజలకు ఏజెన్సీలను తెరచి ఉంచి గ్యాస్ ను సరఫరా చేయాలన్నారు. సంక్రాంతి పండగ దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులను కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ జిల్లాలో 2022-23 సంవత్సరానికి సంబంధించి సీఎంఆర్ డెలివరీ 99 శాతం పూర్తయిదని మిగిలిన 1 శాతాన్ని వారంరోజుల పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు.

గ్రామాలభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం, యాదగిరిగుట్ట మండలం వంగపల్లి క్లస్టర్ రైతు వేదిక, గ్రామపంచాయతీ భవన వ్యాపార సముదాయంలను ప్రారంభించారు. అంగన్వాడీ భవన నిర్మాణనికి శంకుస్థాపన చేశారు. చిన్న కందుకూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం, రజక సంఘ భవనం, సీసీ కెమెరాలను ప్రారంభించారు. బహుపేట లో రెండు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్వామి వివేకానంద ఆర్చ్ ప్రారంబించారు. తాళ్ల గూడెం గ్రామంలో గౌడ సంఘం భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ లతోపాటు, గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామన్నారు. గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఒక్కొక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, చిన్న కందుకూరు గ్రామంలో అన్ని పార్టీలు, యువకులు సీసీ కెమెరాల ఏర్పాటును అభినందించారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి గ్రామ సర్పంచ్ కానుగ కవితబాలరాజు, చిన్న కందుకూరు సర్పంచ్ నమిలే రాజ్యలక్ష్మి రాంచందర్, బహుపేట సర్పంచ్ పద్మ తాళ్ల గూడెం సర్పంచ్ ఈదులకంటి భాస్కర్, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఆలేరు ఎంపీపీ అశోక్, ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి, ఎంపిటిసి రేపాక మౌనిక మహేందర్, ఎంపిటిసి కొక్కలకొండ అరుణ, ఉప సర్పంచ్ రేపాక స్వామి, రామజీపేట సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ, వ్యవసాయ సంచాలకులు డి.పద్మావతి, మండల వ్యవసాయ అధికారి కె.రాజేష్ కుమార్, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి , సిఐ రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి లావణ్య, బండపల్లి స్వామి గౌడ్, మోటే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం అస్తవ్యస్తం

- నిల్వ ఉంటున్న మురికినీరు, చెత్తా చెదారం
- దోమలు, పందులు స్వైరవిహారం
- అనారోగ్య పాలౌవుతున్న కాలనీ వాసులు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



అసలే చలికాలం.. దోమలతో ప్రజల సతమతమవుతున్నారు. ఈ కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయి. దానిని అరికట్టాల్సిన మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో మిర్యాలగూడ మున్సిపాలిటీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురికి కాలువలు ఏరోజుకారోజు శుభ్రం చేయకపోవడంతో మురికి నీరు చేరి దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఇండ్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాలలో మురికి నీరు చేరి చెత్తచెదారంతో దర్శనమిస్తున్నాయి. ఈ మురికి కూపంలో దోమలు ఈగలు పందులు సైరవిహారం చేస్తున్నాయి. మురికి కుంటలలో దోమలు ఈగలు వ్యాప్తి చెందడం వల్ల అవి రాత్రి వేళలో ఇళ్లలో చేరి చిన్నపిల్లలు వృద్ధులను కుట్టు తున్నాయి. దీనివలన చిన్నారులు అనారోగ్యాల పాలవుతున్నారు. సీజనల్ వ్యాధులతో పాటు టైఫాయిడ్ డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు సోకుతున్నాయి. ప్రధానంగా పారిశుధ్యం లోపం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యాల పాలౌ అవుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. సీజనల్ వ్యాధులు తగ్గగా రోజుల తరబడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ వేలాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ప్రతి చలికాలం సీజన్లో దోమల బెడద తీవ్రంగా ఉండడం వల్ల ప్రతిరోజు అన్ని వార్డులలో మున్సిపల్ అధికారులు దోమలను నివారించేందుకు ఫాగింగ్ చేయాలి. కానీ మున్సిపల్ అధికారులు నెలకు ఓసారి కూడా ఫాగింగ్ చేయకపోవడం వలన దోమలు ఈగలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. ప్రధానంగా పట్టణంలోని శివారు కాలనీలతోపాటు స్లాం ఏరియాలో అయినా తాళ్లగడ్డ, బంగారగడ్డ, సీతారాంపురం, ముతిరెడ్డి కుంట సుందర్ నగర్ వినోబా నగర్ గాంధీనగర్ షాబునగర్ బాపూజీ నగర్ ప్రకాష్ నగర్ విద్యానగర్ సబ్ జైలు ఏరియాలలో మురికి కుపాలు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. సబ్ జైల్ ఏరియాలో ఇండ్ల మధ్యనే చెత్తాచెదారం తో పాటు మురికి కూపాలు నెలకొన్నాయి. వాటిని శుభ్రం చేయాలని ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వారానికి ఒకసారి కూడా దోమలను నివారించేందుకు పాగింగ్ చేయడం లేదని విమర్శిస్తున్నారు. విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది తమ పిల్లలు అనారోగ్యాల పాలౌవుతున్నారని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి కాలువలు శుభ్రం చెత్త, చెదారం లేకుండా పారిశుధ్యంను మెరుగుపరచాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

వెంటనే చర్యలు చేపడతాం పూర్ణచందర్.. కమిషనర్

పట్టణంలో పారిశుద్ధ్యని మెరుగుపరిచేందుకు వెంటనే చర్యలు చేపడతాం. మురికి కాలువలు కాలువలు ప్రతిరోజూ శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాం. ఖాళీ ప్లాటలో మురికి నీరు చెత్తాచెదారం ఉండకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. ప్రధానంగా దోమలు వ్యాప్తి చెందుతున్న స్లమ్ ఏరియాలలో ప్రతిరోజు దోమల నివారణకు ఫాగింగ్ చేస్తాం.

హక్కులపై కేంద్ర ప్రభుత్వ దాడిని తిప్పికొట్టండి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-నల్లగొండటౌన్

గ్రామీణ ప్రజల పనిహక్కులపై కేంద్ర ప్రభుత్వ దాడిని తిప్పి కొట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య అన్నారు. శుక్రవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్‌బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ భారతంలో పని హక్కుపై కేంద్రప్రభుత్వం దాడి చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ ఏబిపిఎస్‌కి అనుసంధానాన్ని ఉపసంహరించాలని పేర్కొన్నారు. ఏబీపీఎస్ విధించిన కారణంగా ఉపాధి హామీ కింద నమోదైన కోట్లాదిమంది వ్యవసాయ కార్మికుల పని హక్కును నిరాకరించడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం వ్యతిరేకిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు డేటా బేస్‌ను నవీకరించడానికి గడువు 2023 డిసెంబర్ 31తో ముగిసింది. కేంద్ర ప్రభుత్వం ఆ తేదీని మరింత పొడిగించలేదు కేంద్ర ప్రభుత్వం మొదట 2023 జనవరి 31ని విధించిందన్నారు. కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులు ఇప్పటికీ ఏబీపీఎస్‌కి అనర్హులుగా ఉన్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం జాబు కార్డులో 34.8శాతం హోల్డర్లు ఇప్పటికీ ఈ చెల్లింపు పద్ధతికి అనర్హులుగా ఉన్నారని తెలిపారు. ఇన్ యాక్టివ్ జాబ్ కార్డు హోల్డర్లను అనర్హులుగా కేంద్ర ప్రభుత్వం పరిగణిస్తుందని, ఉపాధి హామీ కింద నమోదైన 25.25 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు కేవలం 14.35 కోట్ల మంది క్రియాశీల వ్యవసాయ కార్మికులుగా ప్రభుత్వం ప్రకటించడం పార్లమెంటు ఆమోదించిన ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన కార్మికుల హక్కులను విరుద్ధం క్రియాశీల కార్మికుల్లో 12.7శాతం మంది ఏపీ పిఎస్‌కి, అనార్హులుగా ఉన్నారని తెలిపారు. చట్టరక్షణ కోసం వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో ఉపాధ్యాయుని చట్ట రక్షణ కోసం వివిధ ప్రజా సంఘాలు పేదల్లో పనిచేస్తున్న కార్మిక సంఘాలను కలుపుకొని ఉద్యతలను ఉద్యమాలను తీవ్రతను చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నాయకులు దండంపల్లి సరోజ, కత్తుల లింగస్వామి, పిల్లుట్ల సైదులు, చింతపల్లిలూర్దు, మారయ్యమన్నెం బిక్షం, తదితరులు పాల్గొన్నారు.



పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన కాన్ఫరెన్స్ హాల్లో (డిఎంఎఫ్‌టి) జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ పనులు , చౌటుప్పల్ క్లస్టర్ రూర్బన్ పనులకు సంబంధించిన ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, రోడ్లు, విద్య, వైద్యం, విద్యుత్ తదితర పూర్తికాని అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు ఏ దశలలో ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ 747 పనులకు సంబంధించి 410 పనులు పూర్తి అయ్యాయని, మిగతా పనులు పూర్తి కావాల్సి ఉందని, రూర్బన్ సంబంధించి 11 పనులు పూర్తి కావాల్సి ఉన్నాయని, పనులను సకాలంలో పూర్తిచేసి ఉపయోగం లోకి తేవాలని ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా నీటిపారుదల అధికారి నరసింహ, నీటిపారుదల శాఖ డిఇ ఖుర్షిద్, విద్యుత్ శాఖ డిఇ మల్లికార్జున్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

కొమరబండ గ్రామంలో ఉద్రిక్తత

- రెండు వర్గాల మధ్య ఘర్షణ
- రాళ్లతో దాడులు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సొసైటీ ఎన్నికలు సందర్భంగా రెండు వర్గాల మధ్య ఘర్షణతో గ్రామంలో ఉధృక్తత చోటుచేసుకుంది. గ్రామంలో మత్స్య పారిశ్రామిక సొసైటీ ఎన్నికలు శుక్రవారం గ్రామంలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. సుమారు 289 మంది ఎన్నికలో పాల్గొన్నారు. మత్స్య శాఖ ఎన్నికల గాను తొమ్మిది డైరెక్టర్లు గాను 23మంది పోటీ చేయగా వారిలో దేవపంగూ వెంకటి, షేక్ సోంద్ బి, కామల్ల వెంకమ్మ, బత్తుల కిట్టు, కే వీరబాబు, ఎస్‌కే నాగుల్, వేముల వీరబాబు, దేవపంగు ముత్తయ్య గెలిచారు.వీరిలో ముగ్గురు కాంగ్రెస్‌కు మద్దతు తెలపగా ఇద్దరు బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపారు. ఒకరు ఇండిపెండెంట్, మరో ఇద్దరు న్యూటల్‌గా ఉన్నారు.వీరిలో ఓ వ్యక్తి మద్దతు కీలకంగా ఉండడంతో ఆమెను కలవడానికి ఇంటికి వెళ్లిన బీఆర్‌ఎస్ నాయకుడు మామిడి రామారావుపై కేఎల్‌ఆర్‌లో స్థానిక కాంగ్రెస్ నాయకుల సంపేట రవి వర్గం దాడికి పాల్పడ్డారు. మామిడి రామారావు వర్గం సంపేట రవి వర్గం మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది.కారులోనే ఉన్న బీఆర్‌ఎస్ నాయకుడు రామారావు పై కాంగ్రెస్ నాయకులు రవి దాడి చేయడంతో ఇరువర్గాలు దాడికి దిగారు.ప్రధాన రహదారిపై కారుపై రాళ్లు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లాఠీచార్జి చేసి ఇరు వర్గాల ఆందోళకారులను చెల్లాచెదురు చేశారు.ఎలాంటి ఘర్షణ జరగకుండా పోలీసులు గ్రామంలో పికేటింగ్ ఏర్పాటు చేశారు.

ఏఎస్.రావు పరీక్షలో జయ ప్రభంజనం

నవతెలంగాణ-కోదాడరూరల్



ఐఐటీ ఫౌండేషన్‌కు కొలమానంగా పరిగణించబడుతున్న ఏఎస్.రావు అవార్డు కౌన్సిల్ వారు నిర్వహించిన 33వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ మొదటి లెవెల్‌లో కోదడకు చెందిన జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలలో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా 5 ర్యాంకులు సాధిం చిందని ఆ పాఠశాల కర స్పాండెంట్ జయ వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో 9వ తరగతి నుండి సీహెచ్. అక్షయ్, ఎ.వేద, ఎస్‌కె ఇఫ్రాస్నీమ్, వి.హర్ష వర్ధిని,10వ తరగతి నుండి పి.అక్షర మైత్రేయి సాధించారు.ఈ సంద ర్భంగా అర్హత సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రిన్సిపాల్ చిలివేరు వేణు అభినందించారు.తాము నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా విద్యార్థులు భవిష్యత్ లో ప్రతిష్ఠా త్మక ఐఐటీలలో కూడా ప్రవేశాలు సాధించగలరని తెలిపారు. తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాలా సహకరిస్తున్న తల్లి దండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

వార్షికోత్సవం పాఠశాల పురోగతికి దోహదపడుతుంది

- వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్‌వీ. కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పాఠశాల వార్షికోత్సవం అనేది పాఠశాల పురోగతికి దోహదపడుతుందని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వి. కర్ణన్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల సెయింట్ ఆల్ఫాన్సెస్ హైస్కూల్లో మాన్ ఫోర్ట్ సీబీఎస్ఈ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం సినీ నటుడు మధునందన్ మాట్లాడుతూ సెయింట్ ఆల్ఫోన్సస్ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు ఆనందరావు, జలంధర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ బాలఇన్నా, కరస్పాండెంట్ బ్రదర్ ఉదయ్ కుమార్ రెడ్డి, బ్రదర్ చాకో, బ్రదర్ పిటి. జోసఫ్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మొరిగాడి యాదగిరి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు ప్రాంత ప్రజ ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి కామ్రేడ్ మోరిగాడి యాదగిరి అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ.ఇక్బాల్ అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవనంలో యాదగిరి వర్ధంతి సభ నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు ప్రాంతంలో కార్మికులు, కర్షకులు పేదల కోసం జరిగిన ప్రజాతంత్ర ఉద్యమాలలో మోరిగాడి యాదగిరి పాత్ర అమోఘమైనదని కొనియాడారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించి, ఉమ్మడి జిల్లాలోనే ఆలేరు ప్రాంతంలో బలమైన గీత కార్మిక సంఘం నిర్మాణం చేశారని అన్నారు. కార్మికులు కర్షకులు పేదలు సమస్యలపై నిరంతరం బలమైన పోరాటాలు నిర్మించడమే మొరిగాడి యాదగిరి కి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్ ,మండల కన్వీనర్ సంఘీ రాజు, డీవైఎఫ్ఐ నాయకులు బోనగిరి గణేష్ ,వడ్డెమాను విప్లవ్, మొరిగాడి యాదగిరి కుమారులు మోరిగాడి విజయ్, మొరిగాడి అజయ్ ,సీపీఐ(ఎం) నాయకులు ఘనగాని మల్లేష్ ,సూద గాని సత్య రాజయ్య , వడ్డేమాన్ బాలరాజు, మోరిగాడి మహేష్, మోరిగాడి అశోక్, అంజయ్య , ఎక్కాల్దేవ్ భాస్కర్, గొడుగు దాసు, మోరిగాడి రాజు, ఘనగాని రాజు, గజ్జల నరసింహులు ,బొప్పిడి యాదగిరి , ఎర్ర రాజు ,మాదాని నవీన్, గొడుగు దాసు ,దూసరి బిక్షపతి ,కటకం సుదర్శన్ , బండ సిద్ధులు, మహేష్ ,కూరెళ్ళ రవి పాల్గొన్నారు.

కుక్కల దాడిలో జింకకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని శుక్రవారం కుర్మేడ్ గ్రామ శివారులో కుక్కల దాడిలో జింకకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలతో రోడ్డు పక్క సమీపంలో పడి ఉండటాన్ని స్థానికులు గమనించి చింతపల్లి పోలీసులకు అప్పచెప్పారు. దీంతో స్థానిక వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ ప్రథమ చికిత్స అందించి అనంతరం నల్గొండ అటవీ శాఖ అధికారి ఉదయ్ కి అప్పగించినట్లు ఏ ఎస్ ఐ చంద్రారెడ్డి తెలిపారు.

జాతీయ రహదారిపై కారు దగ్ధం

నవతెలంగాణ-చిట్యాల టౌన్

హైదరాబాదు నుండి గుంటూరు కు శుక్రవారం ఇద్దరు వ్యక్తులు ఏపీ 28 బివై 1171 నెంబర్ గల కారులో వెళ్తుండగా చిట్యాల మండలంలోని వెల్మినేడు గ్రామ సమీపంలో గల ఆంజనేయ స్వామి గుడి సమీపంలోకి రాగానే కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైందని కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాలేదని చిట్యాల ఎస్సై ఇరుగు రవి తెలిపారు.

రామమందిరాన్ని నిర్మించడం గర్వకారణం

- 22న హిందువులకు పెద్దపండుగ
- అన్నదానానికి బియ్యం అందజేయడం నా అదృష్టం
- రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య

నవతెలంగాణ-సూర్యాపేట



ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించడం ప్రతి హిందువు గర్వించదగ్గ విషయమని జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమ నర్సయ్య అన్నారు.అయోధ్యలో ఈనెల 22న రామమందిరం ప్రారంభం సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద అయోధ్యకు పంపించడానికి గాను అమర్నాథ్ అన్నదాన సేవా సమితికి 200 కింటాళ్ల బియ్యం అందజేశారు.బియ్యం లారీ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రపంచదేశాల్లో భారతదేశం హిందూ సంప్రదాయం ఎంతో గొప్పదని పవిత్రమైనదని కొనియాడారు.రామమందిర నిర్మాణానికి పూనుకొని నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా దేశదేశాల్లో ఉన్న హిందువులు కొలిచేది శ్రీరాముడినేనని పేర్కొన్నారు. హిందువుగా పుట్టడం ఈ దేశంలో ప్రతి ఒక్కరి అదృష్టమన్నారు.తాను ప్రజాసేవలో ముందుంటానని ,శ్రీరామ మందిర ప్రారంభం అన్నదానానికి బియ్యం పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు.ఈ నెల 22న హిందువులకు పెద్ద పండుగ అని, ప్రతిఒక్కరూ అయోధ్యకు వెళ్లి ఆ శ్రీరాముని దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ అధినేత మీలామహదేవ్, కక్కిరేణి చంద్రశేఖర్,పర్వతం శ్రీధర్, మీలా వాసుదేవ్,సింగిరికొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, నూక వెంకటేశంగుప్తా, బ్రాహండ్లపల్లి మురళీధర్, సవరాల సత్యనారాయణ, పెద్దిరెడ్డి గణేష్,మీలా వంశీ, పబ్బు ప్రకాష్, మంచాల రంగయ్య, నాగవెల్లి ప్రభాకర్, గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్, బెలిదే శ్రీనివాస్, పబ్బతి వేణుమాధవ్, సోమఅశోక్, కలకోటలక్ష్మయ్య, వెంపటిశబరినాథ్, దేవరశెట్టి సత్యనారాయణ, ఇమ్మడిఅంజయ్య, ఇమ్మడిసోమయ్య, రాంబాబు, గజ్జి ఉపేందర్, బచ్చుపురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.